క్లుప్తంగా

నేడు సీతమ్మగట్టు తిరునాళ్ల

సదుం: మండలంలోని సీతమ్మగుట్ట వద్ద ఆదివారం తిరునాళ్లు వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శివరాత్రి మరుసటి రోజు తిరునాళ్ల నిర్వహించడం ఆనవాయితీ. భక్తులు గుట్టపైనున్న సీతమ్మ ఆలయం, శివాలయం, గుట్టకింద ఉన్న వినాయక, ఆంజినేయస్వామి ఆలయాలను సందర్శించి పూజలు చేస్తారు. ఈసందర్భంగా అన్నదానం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నేడు మండల సమావేశం

గంగవరం: గంగవరం మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే వెంకటేగౌడ ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధిపై అధికారులకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని పేర్కొన్నారు.

ఆభరణాల బహూకరణ



ఆభరణాలు అందిస్తున్న దాతలు

సదుం: స్థానిక వల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయానికి పీలేరుకు చెందిన రిటైర్డు టీచర్ రెడ్డెప్పరెడ్డి, కుటుంబ సభ్యులు రూ.30 వేలు విలువ చేసే బంగారు ఆభరణాలు, వస్త్రాలు శనివారం కానుకగా అందించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి తెలిపారు. వారికి ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బస్సు షెల్టర్ ఢీకొన్న లారీ

కుప్పం రూరల్: మండలంలోని కొత్తయిండ్లు లోని బస్సు షెల్టర్‌ను శనివారం ఉదయం లారీ ఢీకొంది. గ్రానైట్ రాళ్ల లోడ్‌తో కొత్తపల్లెకు వెళుతున్న ఐషర్ లారీ అదుపు తప్పడంతో ప్రమాదం జరిగింది. దీంతో బస్సు షెల్టర్ గోడ దెబ్బతింది. ఘటన జరిగిన తర్వాత లారీడ్రైవర్ పరారైయ్యేందుకు యత్నించగా స్థానిక యువకులు పట్టుకున్నారు. షెల్టర్ మరమ్మతుల నిమిత్తం నగదు వసూలు చేసినట్లు సమాచారం.

కోలాహలంగా క్రీడాపోటీలు



చౌడేపల్లి: మండలంలోని యర్రపల్లె బసవేశ్వర స్వామి ఆలయం వద్ద మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని క్రీడాపోటీలు కోలాహలంగా జరిగాయి. ఈగ్రామంతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు బెంగళూరులో స్థిరపడి వివిధ ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తున్నారు. ఏటా మహాశివరాత్రి పండుగకు అందరూ ఇక్కడికి చేరుకుంటారు. యువకులు, చిన్నా పెద్దా తేడా లేకుండా వివిధ రకాల క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. అత్తలు, కోడళ్లు, అల్లుళ్లు, మామలు పాల్గొని సందడిగా గడిపారు.

నేటి నుంచి సభ్యత్వ నమోదు

పలమనేరు: పలమనేరు పరిరక్షణ సమితి సభ్యత్వ నమోదును ఆదివారం నుంచి ప్రారంభిస్తున్నట్లు సమితి అధ్యక్ష్య, కార్యదర్శులు సుబ్రమణ్యం పిళ్లై, నరసింహులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 28వ తేదీ వరకు నమోదు కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు రూ.500 చెల్లించి సభ్యులుగా చేరవచ్చని, వివరాల కోసం తమ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.

భక్తులకు అన్నదానం

రొంపిచెర్ల: మహా శివరాత్రి సందర్భంగా పెద్దగొట్టిగల్లు సమీపం ఓంకారేశ్వర స్వామి ఆలయంలో దాతలు శనివారం 500 మందికి అన్నదానం చేశారు. అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన వాసవీ కపుల్స్ క్లబ్ సంయుక్తంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. జోనల్ చైర్మెన్ పామిడి జయచంద్ర, గ్రంధి నరసింహులు, క్లబ్ గ్రేటర్ చైర్మన్ అరవింద్‌బాబు, శివగణేష్, వెంకట సురేష్, శంకరనాథ్, వాసవి క్లబ్ మహిళలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వ్యాసరచన పోటీ ఫలితాలు విడుదల

పలమనేరు: పలమనేరుకు చెందిన తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి జాతీయస్థాయిలో మాతృభాషపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల ఫలితాలను ఆ సమితి అధ్యక్షులు తులసీనాథం నాయుడు శనివారం ఓ ప్రకటనలో ప్రకటించారు. హైదరాబాద్‌కు చెందిన సాయి హర్షిత, అభిషేక్, సంకీర్త్, అక్షిత్, చౌడేపల్లికి చెందిన వర్షిణి, ముషీరాబాద్‌కు చెందిన శ్రియాన్, రాజ్ దుహిత్‌రెడ్డి, పలమనేరుకు చెందిన రాజేష్, గగనదీపిక, అనంతపురం జిల్లా నార్పలకు చెందిన లక్ష్మీరాయ్, గంగవరానికి చెందిన మధురాక్షి, సాజియా, రాజేష్, సంగారెడ్డికి చెందిన దీక్షిత్, మణికొండకు చెందిన శ్రీనివాస్, కూర్మాయికి చెందిన రమ్యశ్రీ, చింతమాకులపల్లికి చెందిన డింపుల్, పుదిపట్లకు చెందిన ధనుంజయ విజేతలుగా నిలిచినట్టు పేర్కొన్నారు. వీరికి ఈనెల 21న పలమనేరులో జరిగే మాతృభాషా దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేయనున్నట్టు తెలిపారు.

ప్రభుం ప్రాణనాథం..



పుంగనూరు: భోగనంజుదేశ్వరస్వామి ఆలయంలో పూజలు



పలమనేరు: యోగశివుని ఆలయంలో కల్యాణోత్సవం

పలమనేరు: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పట్టణంలోని శ్రీకాశీవిశ్వేశ్వరాలయం శివనామ స్మరణలతో హోరెత్తింది. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. ఉదయం స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. పండరి భజనలు, రామకోటి నిర్వహించారు. రూరల్ మండలం కూర్మాయిలోని శ్రీమహాలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణలు, పూజలు జరిగాయి. అన్నదానం చేశారు. మండలంలోని తొప్పనపల్లె శ్రీకామాక్షి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో కల్యాణోత్సవం కనుల పండుగగా జరిగింది. పెంగరగుంట క్రాస్‌లోని యోగశివుని విగ్రహం వద్ద ఘనంగా పూజలు జరిగాయి. కల్యాణోత్సవం జరిగింది. జగమర్ల అడవిలో వెలసిన పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

అంగరంగ వైభవం..

పుంగనూరు: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం శైవ క్షేత్రాల్లో రుద్రాభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు జరిగాయి. గ్రూపు ఆలయాల ఈవో కమలాకర్ ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీభోగనంజుండేశ్వరస్వామి ఆలయం, శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం, శ్రీ అగస్తీ శ్వరాలయం, భీమగానిపల్లె భీమేశ్వరాలయం, రాగానిపల్లె రోడ్డులోని పరమేశ్వరస్వామి ఆలయం, యాబైరాళ్ల మొరవ వద్ద ఉన్న శివాలయానికి భక్తులు పోటెత్తారు. మహిళలు నెయ్యిదీపాలు వెలిగించి మొ క్కులు చెల్లించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

భక్తుల సందడి

సదుం: ఎర్రాతివారిపల్లె అయ్యప్పస్వామి ఆలయంలోని నాగమల్లేశ్వరస్వామి ఆలయం, నడిగడ్డ మల్లేశ్వరస్వామి, జంగంపల్లె కాశీవిశ్వేశ్వరస్వామి, సదుం మరకతలింగేశ్వరస్వామి, కొత్తపల్లె శ్రీవారి పాదక్షేత్రంలో తెల్లవారు జామునుంచే భక్తుల రద్దీ కనిపించింది. కన్నెముల వినాయకస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. ఊటుపల్లె దేవలంబోడులో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

కోగిలేరు జలకంఠేశ్వరస్వామి ఆలయంలో..

పెద్దపంజాణి: మండలంలో కోగిలేరు జలకంఠేశ్వర స్వామి, వీరప్పల్లి యోగనందీశ్వర స్వామి, రాయలపేట బసవేశ్వర స్వామి, బొమ్మరాజుపల్లె కాలభైరవేశ్వర స్వామి ఆలయాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి. వేకువజాము నుంచే భక్తులు అభిషేక పూజల్లో పాల్గొన్నారు. జలకంఠేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. శివకోటి, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అన్నదాన చేశారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: చీలంపల్లెలో వెలసిన శ్రీకపిలేశ్వరస్వామి ఆలయం, నాగిరెడ్డిపల్లె శ్రీసోమేశ్వరస్వామి ఆలయం, పాతపేటలోని శ్రీచెన్నమల్లికార్జునస్వామి ఆలయం, బైరెడ్డిపల్లె సమీపంలోని శ్రీపార్వతీదేవి ఆలయం, కార్వేటికొండపై వెలసిన శ్రీ కాళభైరవే శ్వరి ఆలయం, కైగల్ జలపాతం జలకంఠేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో..

చౌడేపల్లె: మండలకేంద్రంలోని శ్రీఅభీష్టద మత్యుంజయేశ్వరస్వామి ఆలయం, పుదిపట్ల లోని పంచలింగేశ్వరస్వామి, యర్రపల్లె శ్రీబసవేశ్వరస్వామి ఆలయాలు శివనామస్మరణ తో మార్మోగాయి. భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం ఆలయాల్లో రుద్రాభిషేకం ,అర్చనలు, అభిషేకాలు చేశారు. భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. యర్రప్పల్లెలో ఉత్సవమూర్తిని నందివాహనంపై ఊరేగించారు. భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించారు.

హరహర మహాదేవ..

వి.కోట: పట్టణం, దాసార్లపల్లెలోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీ సాగింది. పట్టణంలో సాయంత్రం రావణాసుర వాహనంపై స్వామివారు విహరించారు. రాత్రి ఆలయం వద్ద హరికథలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. కర్ణాటక, ఆంధ్రకూడలిలోని కమ్మసంద్రంలో వెలసిన కోటిలింగేశ్వర క్షేత్రానికి శివరాత్రి పర్వదినం సందర్భంగా మంగళవారం భక్తులు పోటెత్తారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: మండల కేంద్రానికి సమీపంలోని కట్టకింద శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మెన్ కోటా వెంకటరమణ భక్తులకు సౌకర్యంగా ఏర్పాటు చేశారు. అర్చకులు మునిరాజ శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు. మోటుమల్లెల కాశీ విశ్వేరస్వామి ఆలయంలో కూడా ఆలయ కమిటీ చైర్మెన్ ద్వారకనాథరెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కట్ట కింద శివాలయంలో ఆదివారం ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.



పుంగనూరు: నెక్కుందిలో ప్రత్యేక అలంకరణ



సదుం: ఎర్రాతివారిపల్లెలో నాగమల్లేశ్వరస్వామి



వి.కోట: విశేష అలంకరణలో కాశీవిశ్వేశ్వరస్వామి



బైరెడ్డిపల్లె: విశేష అలంకరణలో కాలభైరవేశ్వరస్వామి



పెద్దపంజాణి: విశిష్ట అలంకరణలో యోగనందీశ్వరస్వామి



పెద్దపంజాణి: ప్రత్యేక అలంకరణలో జలకంఠేశ్వరస్వామి



చౌడేపల్లె: ఎర్రపల్లె బసవేశ్వరస్వామి



పలమనేరు: పెంగరగుంట క్రాస్ యోగశివుని విగ్రహం వద్ద సందడి



వి.కోట: కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో..

మల్లికార్జునస్వామి సేవలో మంత్రి పెద్దిరెడ్డి



కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ పూజల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మల్లికార్జునస్వామి పూజల్లో మంత్రి పెద్దిరెడ్డి,



సోమల: మల్లేశ్వరస్వామి సేవలో పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

పులిచెర్ల(కల్లూరు): మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం మండలంలోని చిచ్చిలివారిపల్లె శ్రీమల్లికార్జునస్వామి, దేవళం పేటలోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామివారిని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శనఏర్పాట్లు చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, నాయకులు రెడ్డీశ్వరరెడ్డి, ఎస్ఎస్ రెడ్డి ప్రకాష్, నాద మునిరెడ్డి, హేమసుందరరెడ్డి, చెంచురెడ్డి, ముర్వత్ బాషా, సర్పంచ్‌లు రాణెమ్మ,ఉషారాణి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

గార్గేయ మునీశ్వరస్వామి ఆలయంలో..

సోమల: మండలంలోని పెద్ద ఉప్పరపల్లె సమీప దుర్గం కొండల్లో వెలసిన శ్రీగార్గేయ మునీశ్వర స్వామి ఆలయ మహా శివరాత్రి ప్రత్యేక అభిషేక పూజల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. కొండపై జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి త్వరిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఇరికిపెంట పంచాయతీ మధురమల్లె కొండల్లో వెలసిన శ్రీమల్లేశ్వరస్వామిని ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి దర్శించుకున్నారు. పలువురు కొండపైకి చేరుకోవడానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆయన దృష్టికి తేవడంతో, మంత్రి పెద్దిరెడ్డితో మాట్లాడి మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, ఎంపీపీ ఈశ్వరయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగాధరం, నేతలు సర్వేశ్వరమ్మ, నాగభూషణంరెడ్డి, ప్రభాకర, గణపతి, కొదండరాజు, శీలం గణేష్, భాస్కర్, రవీంద్రరెడ్డి, ఐలా సూరి, సయ్యద్ బాషా పాల్గొన్నారు.



సదుం: కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవంలో మంత్రి పెద్దిరెడ్డి

కమ్యూనిటీ భవనం ప్రారంభించిన మంత్రి

సదుం: నడిగడ్డ పంచాయతీ పరిధిలోని మల్లెంతోపు మల్లేశ్వరస్వామి ఆలయం సమీపంలో తాతముని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కమ్యునిటీ భవనాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం ప్రారంభించారు. ముందుగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక అభిషేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు. ఆలయంలో పూజలు, అన్నదానానికి పుత్రాజు కుటుంబీకులు ఉభయదారులుగా వ్యవహరించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, నాగభూషణంరెడ్డి, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏనుగుల బీభత్సం



మామిడితోటలో ఇంటిని కూల్చేసిన ఏనుగులు



వరిపంటను తొక్కేసిన గజరాజులు

బంగారుపాళెం: మండలంలోని అటవీ సరిహద్దు గ్రామం తుంబపాళెంలో శుక్రవారం రాత్రి ఏనుగులు పంటపొలాలపై దాడి చేసి బీభత్సం సృష్టించాయి. గ్రామానికి చెందిన రైతు దేవేంద్రకు చెందిన మామిడితోటలో నిర్మించిన ఇంటిని కూల్చేశాయి. మామిడి చెట్లను, బోరుబావి పైపును విరిచేశాయని రైతు వాపోయాడు. అలాగే మునిరాజ, మల్లయ్యకు చెందిన వరిపంటను తొక్కేశాయి. చిరంజీవి, కేశవులు, మురళికి సంబంధించిన పనస, మామిడి చెట్లు కొమ్మలను విరిచేశాయి. నాలుగు ఏనుగులు జగమర్ల అటవీ ప్రాంతం నుంచి పంటపొలాలపైకి వచ్చాయని, ఏటా ఏనుగులు పంటపొలాలపై దాడులు చేసి తీవ్రంగా నష్టపరుస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏనుగులను పంటపొలాల్లోకి రాకుండా అటవీశాఖ అధికారులు నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కమనీయం.. వీరభద్రస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

బైరెడ్డిపల్లె: మండలంలోని నెల్లిపట్ల సమీపంలో వెలసిన శ్రీవీరభద్రస్వామి ఆలయంలో శనివారం కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. శ్రీభద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఉత్సవమూర్తులను కల్యాణ వేదికపై కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేపట్టారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కల్యాణం తిలకించి పరవశించారు. అన్నదానం చేశారు.

మహాదేవాయ మనసాస్మరామి







గుడుపల్లె: విశేష అలంకరణలో మల్లేశ్వరస్వామి, రామకుప్పం: విశిష్ట అలంకరణలో కాశీవిశ్వేశ్వరుడు, శాంతిపురం: అబకలదొడ్డిలో సోమేశ్వరస్వామి

గుడుపల్లె: మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని మల్లప్పకొండ మల్లేశ్వరస్వామి ఆలయం భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. భక్తుల కోసం ఆలయంలో ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మల్లేశ్వరస్వామిని విశేషంగా అలంకరించారు. రాత్రి జాగరణ చేసే భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గుడివంక గంగాధరేశ్వరస్వామి, కాడేపల్లె నాగదేశ్వరస్వామి ఆలయాల్లో కూడా ప్రత్యేక అభిషేక పూజలు జరిగాయి. నాగదేశ్వరస్వామి ఆలయంలో శివకోటిని నిర్వహించారు.

మల్లేశ్వరస్వామి సేవలో ప్రముఖులు

మల్లప్పకొండ శ్రీమల్లేశ్వరస్వామిని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్, కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. తీర్థప్రసాదాలను అందజేశారు.



విద్యుద్దీపకాంతుల్లో కంగుంది వీరూపాక్షస్వామి ఆలయం

నేడు శివపార్వతుల కల్యాణం

శాంతిపురం: మండలంలోని అబకలదొడ్డి, జంగాలపల్లి, తుమ్మిశి, ఎంకె పురం, రాళ్లబూదుగూరు, శాంతిపురం శివాలయాల్లో మహా శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. రాత్రి జాగారం చేసే భక్తుల కోసం అబకలదొడ్డి సోమేశ్వరస్వామి ఆలయం వద్ద శ్రీరామాంజనేయ యుద్ధం పౌరాణిక నాటక ప్రదర్శన నిర్వహించారు. ఆదివారం ఉదయం 8 గంటలకు శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్నట్టు అర్చకులు కాశీవిశ్వనాథశాస్త్రి తెలిపారు. భక్తులు పాల్గొని స్వామి,అమ్మవార్ల అనుగ్రహం పొందాలని కోరారు.

కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో

రామకుప్పం: రామకుప్పంలోని అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వేశ్వరుని ఆలయంలో ఉదయం ప్రత్యేక అభిషేక పూజలు. విశిష్ట అలంకారం చేశారు. తెల్లవారుజాము నుంచి స్వామి, అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

కుప్పంరూరల్: కంగుంది వీరూపాక్షస్వామి, వానగుట్టపల్లె సిద్దేశ్వరస్వామి, బంగారునత్తం శివాలయం, నూలుకుంటలోని బాలమురుగన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు అందించారు.